మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 9 ఏప్రిల్ 2025 పేజీలు 8

- పశు వైద్యాధికారులు ఎప్పుడొస్తారో ఎప్పుడు ఎళ్తారో తెల్వదాయా
- ఎండలకు రోగాల బారిన పడుతున్న మూగజీవులు
- 12 గంటలైన తెరుచుకొని కార్యాలయం రవిధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం
- మూసి ఉండడంతో వెను తిరిగిన ఆయా గ్రామాల పాడి రైతులు
- ప్రభుత్వం ఉచితంగా అందించే మందులు అమ్మి సొమ్ము

# మూగరోదన పట్టేదెవరికి..?





బయట పశువైద్య కార్యాలయం ఓపెన్, లోపల తలుపు ముసి ఉన్నది (ఫైల్)

**కృష్ణ మేజర్‌న్యూస్:** ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8గంటలు అయ్యిందంటే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఈ ఎండల తీవ్రతకు మనుషులతో పాటు పశువులు కూడా వడదెబ్బ బారిన పడే ప్రమాదమున్నది. ముఖ్యంగా వేసవికాలంలో ముగజీవులకు పలు రకాల రోగాలు ప్రభలే సమయం కావడంతో నోరులేని మూగజీవాలకు అందుబాటులో ఉండి నిరంతరం వైద్య సేవలు అందించాల్సిన పశువైద్యాధికారులు వీధుల పట్ల సమయ పాలన పాటించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నారని మండల పశుపోషకులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు పాడి, పంట రెండు కళ్ళు లాంటివని వ్యవసాయం గిట్టుబాటుకాని రైతులు దాని అనుబంధరంగమైన పాడి పరిశ్రమను నమ్ముకుని పశుపోషకులు జీవన సాగిస్తున్నారు. అలాంటి పాడి పశువులు వ్యాధుల బారిన పడినప్పుడు అత్యవసర సమయంలో పశువులను కాపాడుకోవడానికి పశువైద్య శాలకు పరుగులు పెట్టిన వైద్యం చేసే దిక్కు లేక పశువైద్యశాల మూసి ఉన్న తలుపులే దర్శనమిస్తున్నాయి. మంగళవారం కృష్ణ మండలంలోని పశు వైద్యశాల మధ్యాహ్నం 12 గంటల సమయం అయిన పశువైద్యశాల తలుపులు తెరుచ్చుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మంగళవారం వివిధ గ్రామాల పాడి రైతులు వ్యాధులు వచ్చిన పశువులను పశువైద్యశాల తీసుకు వచ్చిన పశువుల ఆసుపత్రి తలుపులు మూసివేయడంపై పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ విధులకు పశు వైద్యాధికారులు ఎప్పుడొస్తారో ఎప్పుడు వెళ్తారో తెల్వదని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యశాల బయటి తలుపు తెరుచుకున్న లోపల మాత్రం తలుపుకు తాళం వేసి, పైన పటాలం లోన లోటాలం అన్నట్లు, పశువైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆయా గ్రామాల పాడి రైతులు నిరాశగా వెను తిరిగారు. ఇలాంటి సంఘటనలు చాలా నెలల నుంచి కొనసాగుతోన్న అడిగే నాధుడే కరువయ్యారన్ని వాపోయారు. వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన పశువులకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయంటూ రైతులు లబోదిబో మంటున్నారు. పశువైద్యాధికారుల మూగజీవులపై ఇంతా నిర్లక్ష్య వైఖరి ఎందుకని ఈ పాలక అధికారులకు ఈ మూగజీవుల రోదన వినిపించడం లేదా అని పశుపోషకులు ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లాలో కర్ణాటక సరిహద్దు మారుమాల ప్రాంతంలో కృష్ణ మండలం ఉండటంతో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పశువైద్యాదికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా అధికారుల తీరు పట్ల పాడి రైతులు మండిపడ్డారు. పశు వైద్యాధికారులకు పశువుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యానికి నిలువుటద్దమని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పశువులకు ఉచితంగా వైద్యం చేసి మందులు మిగతా 2లో

# విద్య, స్కిల్ డెవలప్మెంట్ పైన ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- త్వరలో డిఎస్సీ, గ్రూప్ 1234తో పాటు, విఆర్ఎ, విఆర్ఓ నియమాకాలకు ఉచిత శిక్షణ
- నిరంతర ప్రక్రియగా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తాం



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** విద్య మరియు స్కిల్ డెవలప్మెంట్ పైన తాను ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాలనే ఉద్దేశంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ పేరుతో నిరుద్యోగ యువతకు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిందని, అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా తక్కువ సమయంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇచ్చిందని, వారంతా ఇప్పుడు వివిధ స్థాయిల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. త్వరలో కొన్ని వేల ప్రభుత్వ ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వస్తాయని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కూడా పారదర్శకంగా తన విధులను తాను నిర్వర్తించడం జరుగుతుందన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ద్వారా ఈ నెల 16 నుంచి ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు నిష్నార్థులైన అధ్యాపకులను నియమించి ఉత్తమమైన శిక్షణ ఇస్తామన్నారు. మిగతా 2లో

# రెండు ఏళ్ల పిల్లల శారీరక మానసిక పెరుగుదలకు పౌష్టికారం ఎంతో ఉపయోగపడుతుంది

- నాణ్యమైన సన్నబియ్యాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు సమకూర్చాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు,



బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్ళు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మిగతా 2లో

# సాగు నీటిని కాపాడేందుకు కలిసి పోరాడాలి

- ప్రజల జీవితాలతో చెలగాటం తగదు
- చివరి శ్వాస వరకు పోరాడుతా
- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఏదుల రిజర్వాయర్ నుండి నల్గొండ జిల్లాకు అక్రమంగా నీటిని తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేయడం జరిగిందని దానిని అడ్డుకునేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు ఎమ్మెల్సీలు ఎంపీలు ముఖ్యమంత్రి నినిలదీయాలని మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అధికార పార్టీ నేతలకు ప్రాజెక్టులపై అవగాహన లేదని ప్రజల కోసం పనిచేయకుండా స్వార్థం కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అన్ని అనుమతులను సాధించడం జరిగిందని 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు పలు గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూపొందించిన పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఇంజనీర్ ఆడిందే ఆటగా పాలకులు పనిచేస్తున్నారని ఎస్ఎల్బీసీ ద్వారా ఆ రెండు నియోజకవర్గాలకు సాగునీరు అందించవచ్చు అందుకు సంబంధించి గతంలో ముఖ్యమంత్రి జీవోను కూడా విడుదల చేశారని దానిని పక్కన పెట్టి నేడు మిగతా 2లో

## విద్య, స్కిల్ డెవలప్మెంట్ పైన ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన టెట్ మరియు డిఎస్సీ పరీక్ష కోసం, విఆర్ఎ, విఆర్ఓ, గ్రూప్ 1 2 3 4 వంటి ఉద్యోగాలకు ఉచిత శిక్షణ నిరంతర ప్రక్రియగా కొనసిగిస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు పాత్రికేయ మిత్రులకు మహబూబ్ నగర్ ఫస్ట్ ద్వారా ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చే శిక్షకులు రవికుమార్ లోకై (అర్థమెటిక్స్), గాది బాలరాజ్, (గణిత శాస్త్రం ), నాని యాదవ్( అర్థమెటిక్స్), బి రాజేంద్ర చారి, (ఇంగ్లీష్)లను పరిచయం చేశారు. అనంతరం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తయారు అవుతుందన్నారు. ఆ విషయం తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని, కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేసి తెలంగాణ సాధన కోసం తన పదవిని త్యాగం చేశారన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు పేరుతో 250 మంది మహిళలకు నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించడం, ఒక్క బ్యాచ్ శిక్షణ పూర్తిచేసుకుని, రెండవ బ్యాచ్ కూడా ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామకాలకు ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించేందుకు ఆయన కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. అందుకు ఎమ్మెల్యేని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ కోచింగ్ సెంటర్ అడ్మిషన్ ఫాం ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మూగరోదన పట్టేదెవరికి..?

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాల్సింది పోయి మందులు అమ్ముకుని సోమ్మచేసుకుంటున్నారని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మండల అధికారుల పట్ల చర్యలు చేపట్టి సమయ పాలన పాటించేలా విధులకు హాజరై పశువులకు నాణ్యమైన వైద్యం అందించాలని మండల పశుపోషకులు వేడుకొంటున్నారు.

## సాగు నీటిని కాపాడేందుకు కలిసి పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి మంత్రులు ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించేందుకు చేస్తున్న కుట్రల వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతారని తీవ్ర ప్రమాదంలో పడే దుస్థితి నెలకొని ఉందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడడం తగదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ప్రాజెక్టులు పూర్తయి ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులకు సాగునీరు అందిందని అన్నారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై అవగాహన కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రాజకీయాలు పదవులు శాశ్వతం కాదని అన్నారు గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే ప్రయత్నం చేస్తే అప్పుడు అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు అడ్డుకున్నారని గుర్తు చేశారు ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి బాల గౌడ్, లక్ష్మయ్య వెంకట స్వామి అర్జునయ్యా భీముడు భీమయ్య విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభా యత్రకు ఆహ్వానం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంపు కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 12వ తేదీన జరిగే హనుమాన్ శోభాయాత్ర కు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ను గద్వాల కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బంగారం పుస్తెచోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని చంద్రాయన గడ్డ కాలనీలో సోమవారం రాత్రి ఇంటి ముందర పడుకొని ఉన్న మహిళ మెడ నుంచి బంగారు నల్లపూసల దండ కు ఉన్న 24 బంగారు పలుకలు పుస్తె దొంగిలించారని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన సౌడమోనిసుజాత భర్త బలరాం లు కలిసి ఇంటి ముందర నిద్రించుచుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మెడలో నుంచి నల్లపూసల దండకుండా 24 బంగారు పలకలు పుస్తే దొంగిలించారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలి : సిపిఎం టౌన్ కార్యదర్శి పరమేశ్వర ఆచారి




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి పరమేశ్వర ఆచారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ గారు కార్యదర్శివర్గ సభ్యురాలు లక్ష్మీ పాల్గొని ప్రసంగించారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ గ్యాసు ధరలు పెంచిసామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ఇప్పుడు ఏకంగా సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం విడ్డూరంగా ఉందన్నారు పేద ప్రజలు పనులు లేక కూలీ దొరకక నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటి కొనలేని తినలేని పరిస్థితిలో ఉన్న ప్రజలకు ఇప్పుడు సిలిండర్ పై ఏకంగా 50 రూపాయలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజల సమకూర్చి నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించడమైనది ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు, జి, మదన్, ఏ ,రమేష్ ,ఎల్, బిసన్న ,ఎన్, రాములు ,జి ,బాలరాజు,మంద ,మన్యం, రత్నయ్య ,సి, పుల్లయ్య ,గొర్ల ,భాస్కర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**గద్వాల మేజర్ న్యూస్:** ఐడీఓసీ తమ ఛాంబర్ నందు రబీ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మూడో వారంలో ప్రారంభించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని,అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు, పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల యుగంధర్ గౌడ్




**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.అదేవిదంగా కొన్నూరు గ్రామం లో ఎస్సీ కాలనీకి చెందిన మొగులమ్మ (తిక్కమ్మ )అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గూడూషా రాచాల యుగేందర్ గౌడ్ తో కలిసి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు,మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగిలన్న, మురళి, మహేష్, పెంటన్న,శివ, బాలరాజు, రవి, దొరబాబు, దేగచారి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు షురూ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు మొదలయ్యాయి. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి కావేరమ్మపేటలోని 2వ వార్డులో నెలకొన్న సమస్యను పరిశీలించి పాత బోరుకు మరమ్మతు నిర్వహించి కొత్త మోటర్ బిగించారు. సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సమస్యను లేవనెత్తడం వల్ల స్పందించిన అధికారులకు 2వ వార్డ్ కౌన్సిలర్ బుక్క మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, నాయకులు బికేఆర్, కోనేటి నరసింహులు , యాదయ్య, యూసుఫ్ , రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## రెండు ఏళ్ల పిల్లల శారీరక మానసిక పెరుగుదలకు పౌష్టికారం ఎంతో ఉపయోగపడుతుంది

(మొదటి పేజీ తరువాయి)

బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీ లు తమ ఆరోగ్యం పై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పరచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు సైతం తమ ఇంట్లో గర్భిణులకు పోషకాహారాన్ని అందించి, ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టాలని, అలా ఇవ్వాలంటే తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశు భ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన కొత్తకోట మండల కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రంలో వచ్చే రైతులకి అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చినప్పటి నుంచి ఎప్పటికప్పుడు తేమ శాతం రిజిస్టర్లలో రాయాలన్నారు. ధాన్యంలో తాలు తొలగించేందుకు ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు, సహకార శాఖ సిబ్బంది నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బ్యాంకు సేవలను గ్రామీణ ప్రజలకు చేరువ చేయాలి

### - ఆర్బిఐ లీడ్ డిస్టిక్ ఆఫీసర్ డిబోజిత్ బౌరా



**లింగాల, మేజర్‌న్యూస్:** మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకు సేవలను మరింత చేరువ చేయాలని ఆర్బిఐ లీడ్ డిస్టిక్ ఆఫీసర్ డిబోజిత్ బౌరా అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని సందర్శించిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతా ప్రజలకు బ్యాంకు సేవలపై ఏవిధంగా అవగాహన కల్పిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహా, సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలపై గ్రామీణ ప్రాంతా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట లీడ్ నాగర్ కర్నూలు డిస్ట్రిక్ట్ లీడ్ మేనేజర్ శ్రీనివాసరావు, యూబీఐ ఆఫీసర్ లక్ష్మణ్, ఎఫ్ఎల్‌సి శేషయ్య, లింగాల సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎండి మన్సూర్, రూపేష్, శ్రీశైలం ఉన్నారు.

## ఒప్పంద్యాపకులను క్రమబద్ధీకరించాలి - పీయూ అధ్యాపకులు



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం ముందు తమను క్రమబద్ధీకరించాలని ఒప్పంద అధ్యాపకులు ఆందోళన నిర్వహించారు. అనంతరము అదనపు డ్యూటీలకు రాజీనామా చేసిన పత్రాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు కు అందజేశారు. ఈ సందర్భంగా ఒప్పందద్దపు సంఘం నాయకులు డాక్టర్ భూమయ్య మాట్లాడుతూ యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను పేర్మినెంట్ చెయ్యాలని,నెట్, సెట్ పిహెచ్డి పీడిఎఫ్ అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వము ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించకుండా జీవో నెంబర్ 21ను విడుదల చేయడము శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ వేణు, డాక్టర్ జ్ఞానేశ్వర్, స్వాతి అయేషా హస్మి తదితరులు పాల్గొన్నారు.

## సత్య యాదవ్ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి

### - మక్తల్ నియోజకవర్గ కర్ని స్వామి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నేడు నారాయణపేట జిల్లాలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ప్రమాణ స్వీకారం జిల్లాలో మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 10 గంటలకు ఉంటుందని ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వీనర్ నాగరావు నామాజీ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి,అన్నారు. ఈ ప్రమాణస్వీకరానికి మక్తల్ నియోజకవర్గం నుండి బిజెపి శ్రేణులు స్వచ్ఛంగా తరలి వచ్చి విజయవంతం వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి , జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ జి బలరాం రెడ్డి, జిల్లా నాయకులు జయంత్ రెడ్డి , డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్వాగత సత్యం, లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## రుప్ల తండాలో పాఠశాల మూసివేసిన ఉపాధ్యాయుడు

### - సహకరించిన కాంప్లెక్స్ హెచ్ఎం, ఎంఈఓల పై చర్య తీసుకోవాలి - డిఈఓకు ఫిర్యాదు



2024 జులై, ఆగష్టు వరకు ఉన్న 12 మంది విద్యార్థులు.



డీఈఓ కు పిర్యాదు చేస్తున్న బంజారా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావన్, సంతోష్, శ్రీను వంశీ తదితరులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి ,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు లేకున్నా బిజినపల్లి మండలం రూప్లా తాండా పాఠశాల మూసివేతకు కారణమైన ఆ పాఠశాల ఉపాధ్యాయుడి ని ,ఎంఇఓ ను సస్పెండ్ చేయాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు శ్రావణ్ ,సంతోష్, శ్రీను, వంశీ తదితరులు మంగళవారం నాగర్ కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో కేత్రిబండ తాండ పాఠశాల,నేడు రూప్ల తాండ పాఠశాల.బడికి సరిగా రాక పాఠశాల మూతకు కారణం అయిన ఓ సంఘ నాయకుడు ఎం ఈ ఓ ను బ్లాక్ మెయిల్ చేస్తూ డ్యూటీ చేయడం లేదని వీరు ఆరోపించారు. జూలై లో సదరు ఉపాధ్యాయుడు బదిలీ పై వచ్చినప్పుడు ఉన్న 12 మంది విద్యార్థులు ఎక్కడికి మాయమై పోయారో ఆయనే సమాధానం చెప్పాలని డీఈఓ కి ఇచ్చిన ఫిర్యాదులో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం బీజీనపల్లి మండలం జిల్లా పరిషత్ హై స్కూల్, మంగనూర్ కాంప్లెక్స్ పరిధిలోని రూప్ల తాండ, గత విద్యా సంవత్సరం జూన్,జూలైలో 12 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల ఏ విధంగా క్లోజ్ చేశారో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు సంఘ నాయకుడు చెప్పాలని కోరారు. గతంలో కేత్రి బండ తండలో కూడా డ్యూటీ చేయకుండా గత ఎంఈఓను భయపెడుతూ కాలం గడిపారనీ,డ్యూటీ చేయమంటే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బ్లాక్ మెయిల్ చేసేవాడని ఎంఈఓ గతంలో ఆరోపించారని ఆ ఆరోపణలు,ఇతర సంఘాల ఆరోపనలు నిజమే అని ప్రస్తుత పరిస్థితి తెలియజేస్తుందన్నారు. 12 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు జూలై-2024లో సదరు ఉపాధ్యాయుడు బదిలీ పై వచ్చారని ఇతను వచ్చిన వెంబడే పిల్లలు ఎక్కడ మాయం అయ్యారో కాంప్లెక్స్ హెచ్ఎం, ఎంఈఓలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు .ఆ ఉపాధ్యాయునికి బిజీనపల్లి కి డూప్యూటీషన్ ఇచ్చి ఆ స్కూల్ ను మూత వేయడం ఎంతవరకు న్యాయమని,ఆ స్కూల్ ను మూత వేసే అధికారం ఎవరిచ్చారని ,ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు లేకున్నా ఏ విధంగా పాఠశాల మూసివేశారో ఎంఈఓ ,హెడ్మాస్టర్లు సమాధానం చెప్పాలన్నారు.ఆ పాద్యాయుడు,కాంప్లెక్స్ హెచ్ఎం ఎంఈఓలు కలిసి ఆ పాఠశాలలో జీరో ఎన్రోల్మెంట్ ఉందని రికార్డు తారుమారు చేసి మార్చారని వీటిపై పూర్తి స్థాయి విచారణ జరిపి సంబంధిత ఉపాధ్యాయుని,అధికారులను సస్పెండ్ చేయాలని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు శ్రావన్, సంతోష్, శ్రీను, వంశీ డిమాండ్ చేస్తూ డీఈఓ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో డీఈఓ కు పిర్యాదు చేసిన ఆ ఉపాధ్యాయులతో లాలూచీ పడి పట్టించుకోలేదని తాండా లలో విద్యార్థులు ఉన్నపటికీ తమ రికార్డు లలో జీరో ఎన్రోల్ మెంట్ చూపించి పాఠశాలను మూత వేసే అధికారం ఎవరిచారని మీరు ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### - అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 27న వరంగల్ ఎలుకతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు పట్టణంలోని తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ గారు అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి సొంత గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అక్కడి నుండే గెలుపును ప్రారంభిస్తామని అన్నారు.రాబోయే రోజులో గ్రామపంచాయతీ నుండి మొదలు పెట్టుకుని జిల్లా స్థాయి వరకు మీరే పాలకులుగా ఉండాలని నా ఆలోచన ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొస్తే ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది, స్థానిక ఎమ్మెల్యే దని, కార్యకర్తలు ఎవరు కూడా కేసులకు భయపడకండి మీకు అంతా కూడా నేను, టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, సీనియర్ నాయకులు అమీనొద్దీన్, కేటీ తిరుపతయ్య, అచ్చంపేట పిఎసిఎస్ చైర్మన్ మందా రాజిరెడ్డి, నాయకులు రాంబాబు నాయక్, కరుణాకర్ రావు, నాగరాజు, కొత్త రవీందర్ రావు, సత్తూ భూపాల్ రావు, గణేష్ రావు, రమేష్ రావు, అంతటి శివ, కుత్బుద్దీన్, ఆంకూరి అంజి, రవీందర్ రెడ్డి, చెన్నకేశవులు, మాధవచారి, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో సయ్యద్ మస్తాబా అలీపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మహబూబ్నగర్ జిల్లా న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి నేతృత్వంలో విడుదల బహిష్కరణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు కోర్టు ప్రాంగణం నుండి ప్రాంగణం బయట వరకు ర్యాలీగా వెళుతూ నినాదాలు చేశారు. న్యాయవాదుల దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ పాలు దఫాలుగా న్యాయవాదులపై దాడులు జరగడం అత్యంత బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.దాడులు చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కోశాధికారి వెంకట్రావు, సంయుక్త కార్యదర్శి నాగోజి, ఇతర కార్యవర్గ సభ్యులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌తో విద్యార్థులకు మెరుగైన విద్య



**కోస్గి మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థులకు మెరుగైన వైద్య అందుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మేకల శ్రీనివాసులు అన్నారు.మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.10వ తరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు టెక్నికల్ కోర్సులను ఎంచుకోవాల ని అన్నారు. మధ్యతరగతి విద్యార్థులకు సువర్ణావకాశం అని అన్నారు.పాలిటెక్నిక్ పరీక్ష ప్రవేశాలకు దరఖాస్తులు ఈనెల 19 న చివరి తేది అని అన్నారు.పరీక్ష ఫీజు 500 వందలని,ఎస్సి,ఎస్టీ విద్యార్థులకు 250 ఉంటుందని అన్నారు.ఎంట్రెన్స్ పరీక్ష మే 13 న ఉంటుందని,వెబ్ ఆప్షన్ లో కోస్గి పట్టణంలో కూడా పరీక్ష కేంద్రం ఉంటుందని సూచించారు.కోస్గి పాలిటెక్నిక్ కళాశాలలో అబ్బాయిలకు హాస్టల్ వసతి సదుపాయం ఉందని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కోస్గి సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సత్యసాయి సేవ సమితి సభ్యుడు విష్ణు మాట్లాడుతూ పట్టణంలోని వేదా పాఠశాలలో ఉచిత కోచింగ్ ఇస్తున్నామని అన్నారు.

## అయ్యప్ప సేవాసమితి చలివేంద్రం ప్రారంభం : ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సామజిక సేవాతోనే మానవ జన్మకు సార్థకతఅని గత 17సంవత్సరాలనుండి కాకర్ల భీమాయ్య స్వచ్ఛందంగా వేసవి కాలం లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చడంపట్ల బీమాయ్యను అభినందిస్తు ఆయన ను ఆదర్శం తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు మంగళవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, కాకర్ల సురేష్ కుమార్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు అంతకు ముందు అయ్యప్ప స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు చిన్న ఉద్యోగిగా పనిచేస్తు పెద్ద మనసుతో ఆయన సంపాదనతో కొంత సమాజ సేవకు కేటాయించి ప్రజలలో మమేక మవ్వడం అభినంద నీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ మార్కెట్ చేర్మెన్ సదాశివరెడ్డి మాజీ మార్కెట్ చేర్మెన్ బండి వేణుగోపాల్ జి సుధాకర్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఆర్టిఎ డైరెక్టర్ పోషల్ రాజు అలెనుర్ వినోద్ సతీష్ గౌడ్ గందె సుమిత్ అయ్యప్ప భక్తులు అప్పి జంగిటి వెంకటేష్ కృష్ణ నవీన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీవో జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంపీడీవో జానయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మధ్యాహ్నం ఎంపీడీవో తనిఖీ చేశారు. ఆనంతరం మధ్యాహ్న భోజనం వంటలు, వంట గదుల పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వంట గదిలో పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి పరిశుభ్రమైన వంట పాత్రలో మధ్యాహ్న భోజనం రుచిగా వండాలని వంట నిర్వాహకులకు సూచనలు, సలహాలు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని పేర్కొన్నారు. నిరంతరం మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. గదిలో భద్రపరిచిన బియ్యం, ఆహార ధాన్యాల నాణ్యత లు పలు రికార్డు ,రిజిస్టర్లను ఎంపీడీవో పరిశీలించారు. విద్యార్థులకు ఎంపీడీవో స్వయంగా భోజనం వడ్డించి, ఆనంతరం వారితో కలిసి ఎంపీడీవో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయు బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పీయూలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** మంగళవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఎంబీఏ విభాగం అధ్యర్యంలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఈ రోజున మన దేశం యొక్క విశేషమైన సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ, మన పురాతన ఆచారాలు, వేషధారణ, కళలు మరియు జీవనశైలిని జరుపుకోవడం ఒక గొప్ప గౌరవం అని, మన మూలాలపైన నిలబడి, ఆనందంగా ఈ సంప్రదాయ దినోత్సవాన్ని సెలబ్రేట్ జరుపుకోవాలని, అందరికి సంప్రదాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య ,విభాగాధిపతి డాక్టర్ జావేద్ ఖాన్ అధ్యాపకులు డాక్టర్ అర్జున్ కుమార్ ,డాక్టర్ అరుంధతి రెడ్డి ,డాక్టర్ నాగసుద విద్యార్థులుపాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

### - సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూర్ గ్రామం ఎస్.సి.కాలనీలో రేషన్ కార్డు లబ్ధిదారుడు హెచ్.గోపాల్, భార్య సత్తమ్మల ఇంట్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్న బియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారులు హెచ్.గోపాల్ ను సన్నం బియ్యం నాణ్యత ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ కి బదులు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు.దొడ్డు బియ్యం తినేవారా అని అడిగారు.ఇప్పుడు సన్న బియ్యం ఎలా ఉంది అని అడిగారు. బాగుంది మేడం అని గోపాల్ అన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తాను తన భార్య ,ముగ్గురు కుమారులు,ఒక కూతురు మొత్తం 6 గురు కుటుంబ సభ్యులు అని గోపాల్ కలెక్టర్ కు తెలిపారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ప్రతి ఒక్కరూ రేషన్ షాప్ ల ద్వారా తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు లబ్ధిదారుల జాబితా లో గోపాల్ భార్య సత్తమ్మ పేరు ఉందని తెలిపారు. గ్రామ యువత, గోపాల్ కుమారుని తో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి పొందడానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం 4లక్షల వరకు బ్యాంక్ ల ద్వారా రుణం సబ్సిడీతో అందిస్తుందని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని అడిగారు.లేదు అని చెప్పడంతో కొత్తగా మహిళలు సంఘం ఏర్పాటు చేసుకొని సభ్యులుగా చేరాలని సూచించారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో మొత్తం 506 చౌక ధరల దుకాణాల ద్వారా 5228 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోడూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీపై వారి ఇంట్లో భోజనం చేసి లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. కోడూర్ గ్రామంలో 761 రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారుడు హెచ్ గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, జిల్లా కలెక్టర్ తన ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు దొడ్డు బియ్యం తో భోజనం చేసినట్లు, ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి. వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్,తహశీల్దార్ సుందర్ రాజ్,ఎం.పి.డి. ఓ కరుణ శ్రీ సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుంది : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో బిజెపి టౌన్ అధ్యక్షులు గందు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రియాశీల సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందని తెలిపారు, రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా సంబరాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టే దిశగా వెళ్తున్నట్లు స్పష్టం చేశారు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పార్టీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు మరియు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాంగ్య నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీను నాయక్, రాంచంద్రయ్య, రంగినేని రవీందర్, తేజస్విని, చందులాల్ చౌహాన్, శివ చంద్ర, గోలి రేనయ్య, బయ్యా రాజు,పోల శ్రీనివాస్, అశోక్, జానకిరాములు, భాస్కర్, అభినవ్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంకును ప్రారంభించిన కేవీఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో వేనేపల్లి నరసింహారావు( మాజీ సర్పంచ్) వేనేపల్లి లక్ష్మమ్మ (మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీయన్ రెడ్డి సంబంధిత అధికారులు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గల మంచినీటి సమస్యను తీర్చుటకు ముందుకు వచ్చి సొంతంగా మినీ వాటర్ ట్యాంకును నిర్మించడం మంచి పరిణామం అన్నారు. అనంతరం మండల విద్యాధికారి మురళీ మోహనాచర్య మాట్లాడుతూ పాఠశాలలోని బాలికల దాహార్తిని తీర్చుటకు మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించిన వేనేపల్లి కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ సర్పంచ్ వేనేపల్లిగణేష్ రావు దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితు రావు సింగిల్ విండో చైర్మెన్ సురేందర్ రెడ్డి ఎంపీడీవో బ్రహ్మచారి హెచ్‌ఎం సుదర్శన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రమేష్ మంద రాజేందర్ రెడ్డి పి కృష్ణారెడ్డి హమీద్ రాజా రంగా రావు బొజ్జ కృష్ణారెడ్డి ఎల్లా గౌడ్ సత్యం పుల్లయ్య సూర్య నాయక్ హరి నాథ్ బాలస్వామి దామోదర్ నిరంజన్ లక్ష్మీనారాయణ రజియా బేగం లచ్చు నాయక్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దిగంబరస్వామి జాతర సందర్భంగా మాజీ జడ్పీటీసీ, బాసు శ్యామల హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. ముందుగా, క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులతో కలిసి బ్యాట్‌బాల్ చేతపట్టి తన క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహణ వల్ల యువకులు మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి అని తెలిపారు. గత కేసిఆర్ ప్రభుత్వం లో సైతం క్రీడలకు అధిక ప్రాధాన్య ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా,మద్దిలేటి,బాసు గోపాల్,వీరన్న, బొజ్జయ్య నాయుడు, బత్తలయ్య, సిద్దు, దోర్నాల వీరేష్,ఆంజనేయులు,రాజు గోపాల్, రాజు, వీరేష్, నాయుడు, జాను, మరియు క్రీడాకారులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ మూడవ జాతర మండల కమిటీ ఎన్నిక



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో అంబేద్కర్ మూడవ జాతర మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవాధ్యక్షులుగా గత్ప రాములు ,కందెన్ పల్లి నరేందర్ మండల అధ్యక్షులు గా ,ఉడ్మల్ గిద్ద భీమప్ప ఉపాధ్యక్షులుగా ,లింగరెడ్డిపల్లి రాములు.కానుకుర్తి ఆశప్ప ప్రధాన కార్యదర్శిగా ,గత్ప భరత్ సహకార దర్శిగా ,లోకుర్తి రవీందర్ .దామరగిద్ద రాజు కోశాధికారిగా ,కంసాన్పల్లి బాలప్ప ప్రచార కార్యదర్శి ,దామరగిద్ద అంజి సలాదారులు ,క్యాతన్ పల్లి అంజప్ప ,దామరగిద్ద హనుమంతు క్యాతన్ పల్లి గోపాల్ సీఎం నరసింహ మహాదేవ్ జో సి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు చిన్నయ్య జిల్లా ఉపాధ్యక్షులు గ్యాంగ్ అన్మంతు ప్రచార జిల్లా ప్రచార కార్యదర్శి బర్ల ఆనంద్ జిల్లా సహాయ కార్యదర్శి వత్తుగుండ్ల గజ్జలప్ప మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ నాగమ్మ మాజీ ఎంపీపీ బక్క నరసప్ప వీళ్ళందరి సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండలంలోని ప్రతి గ్రామము నుండి అధిక సంఖ్యలో జనాలను తరలించాలని గ్యాంగ్ హనుమంతు పిలుపునిచ్చారు.

## నేడుబిజెపిఅధ్యక్షుడు సత్య యాదవ్ ప్రమాణ స్వీకారణ మహోత్సవం

### - ప్రమాణ స్వీకారానికి రానున్న ఎంపి డీకే అరుణతో పాటు బిజెపి పెద్దలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి సర్వం సిద్ధమైంది పేట మొత్తం కాషాయ మాయమైంది ఎటు చూసిన ప్లెక్సీలు కాషయ మయంతో అంగరంగా వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేశారు నారాయణ పేట లో యువతను ఉరుతలుగించే అందరి అభిమాన నాయకుడు ఆన్న అనీ పిలిస్తే పలికే మహానాయకుడు ప్రమాణ స్వీకారానికి నేడు అనగా బుధవారం 10గంటలకు ముహూర్తం ఖరారు కావడంతో జిల్లాలోని ప్రతి గ్రామంలో యువతలో ఎంతో ఉత్సాహం తో గ్రామాల్లో పెద్ద పెద్ద బ్యానర్స్ వేస్తున్నారు ప్రతి గ్రామంలో సత్యం అంటే తెలువని నాయకుడు లేడు అనడంలో అతిశయోక్తి లేదు నిజంగా రేపు రాబోయే ఎన్నికల్లో నారాయణ పేట జిల్లా మొత్తం ఎమ్మెల్యే టికెట్ బీసీ లకి కేటాయిస్తే సత్యాయదావ్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని యువత ఆశ భావం వ్యక్తం చేస్తుంది.

## భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లో భాగంగా "గావ్ చలో బస్తీ చలో"



**దరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.కె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ "గావ్ చలో బస్తీ చలో" అభియన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుందన్నారు.వార్డ్ స్థితిగతులను పరిశీలించి అ వార్డ్ లో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను, కవులు, కళాకారులు, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలని కార్యకర్తలకు సూచించారు.బీజేపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలని పిలుపునిచ్చారు.10,11,12తేదీలలో అంగన్వాడీ కేంద్రం లేదా పాఠశాల , సరస్సులు, చెరువుల, కుంటలు వంటి నీటి వనరుల్లో పరిశుభ్రతా కార్యక్రమాలు చేయలని మరియు బిజెపి జెండాలు పట్టుకొని పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని వీధుల్లో ఊరేగింపు తో పాటు బూత్ కమిటీ సమావేశం గ్రామస్తులతో ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ సంజీవ్ భరద్వాజ్, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, మండల కౌన్సిల్ మెంబర్ రాజేష్ అయ్యా సీనియర్ నాయకులు దరూర్ కిష్టాన్న,మార్లబీడు జనార్దన్ రెడ్డి,హనుమంత రాయ తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందిగా అమలు చేయాలి

### - స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లోని విసిహాల్లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం గంజాయి కాకుండా బీడీ, సిగరెట్, మద్యం లాంటివి కూడా విద్యార్థుల పై ప్రభావం చూపే ఆస్కార%శీ% ఉందని, కళాశాలల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య స్పందిస్తూ జిల్లాలో 109 అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలో 2022 లో మూడు కేసులు, 2024 లో మూడు కేసులు నమోదు అయ్యాయని ప్రస్తుతం ట్రయల్ నడుస్తున్నాయని డి.ఎస్.పి వివరించారు. ఇకపై జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వచ్చే సమావేశానికి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి, సైకాలాజిస్టు కూడా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేఘా గాంధీ, ఎక్సైజ్ సిఐలు అశోక్ కుమార్, బాల కృష్ణ, ఎస్ ఐ లు గురవయ్య, ఎల్.ఎస్. శీరిషా, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, డీపీ ఆర్ ఓ ఎం.ఏ. రషీద్, డీ.ఐ.ఈ.వో సుదర్శన్, డీఈఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇదే ప్రతి పేదవాడు కలలు కన్నా తెలంగాణ

### - ప్రతి పేద,మధ్యతరగతి ఇంటికి సన్న బియ్యం అందాలి - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**చిన్నంబావి మేజర్న్యూస్:** రాష్ట్రంలో తెల్ల రేషన్ కలిగిన ప్రతి పేద ,మధ్యతరగతి కుటుంబాలకు నేటినుంచి గ్రామలలో సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ సర్కార్ భావించింది. వేల కోట్లు రూపాయలు సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ( పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న 85% పైగా దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆయా సమీపంలోనే దుకాణాలలో కిలో 10 రూపాయల నుంచి 13 రూపాయల వరకు అమ్ముకోవడం జరిగింది. ఇదే నేపథ్యంలో ఆ దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా పాలన ఆలోచన చేసింది ప్రజలు తినని ఈ దొడ్డు బియ్యాన్ని రూ:10665 కోట్లు వేచించి పంపిణీ చేయడం కంటే అదనంగా మరో రూ:2800 కోట్ల రూపాయలు వేచించి సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా ఉచిత బియ్యం సద్వినియోగం అవుతుందని తేల్చింది. ఈ సందర్భంగా రేషన్ ద్వారా లభించే ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరమనే చెప్పాలి ఇదే ప్రతి పేదవాడు కలలు కన్నా తెలంగాణ అని. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం గురించి ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా పేద ప్రజల అభ్యున్నతికై పేద ప్రజలకు సన్న బియ్యం అందజేయాలని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందిన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నేడు మండల కేంద్రం లోని బెక్కెం, మియ్యపూర్, వెల్లగొండ, గూడెం, చిన్నమారుర్, చిన్నదగడ గ్రామలలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. సన్న బియ్యం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు రామచంద్ర రామచంద్ర రెడ్డి , మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్, జంగ బీచుపల్లి యాదవ్, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్, వడ్డెమాను బిచ్చన్న, తేజరెడ్డి, బెక్కె%శీ% కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందడి కృష్ణ, రామస్వామి, బాలకృష్ణ,తిరుపలు, డీలర్ శశిధర్, సతీష్ కుమార్, విమ్మలెంక శివ, మాజీ సర్పంచ్ కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్

### - ట్వినింగ్ పొగ్రాం ద్వారా హైస్కూల్లను సందర్శించిన వివిధ పాఠశాలల విద్యార్థులు




**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య సాధ్యమని మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు పాఠశాలల ఐదు, ఏడు తరగతులు చదువుతున్న విద్యార్థులు ట్వినింగ్ ప్రోగ్రాం ద్వారా లింగాల, అంబటిపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాలలైన అప్పాయిపల్లి, చెన్నంపల్లి,అంబటిపల్లి, కోమటికుంట,శాయిన్ పేట పాఠశాలల్లో చదువుతున్న7వ తరగతి,5వ తరగతి పూర్తి చేయుచున్న విద్యార్థులకు లింగాల, అంబడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను తీసుకెళ్లి ఉన్నత పాఠశాలలో ఉన్న నాణ్యమైన విద్య ప్రమాణాలను విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అయిన విద్యా ప్రమాణాలు పెంచడానికి వృత్తి విద్య ప్రమాణం కలిగిన అనుభవజ్ఞులైన అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంచే విద్య బోధన నిర్వహించ బడుతుందన్నారు.దీని ద్వారా విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి దొహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య అందించబడుతుందని విద్యర్థులు జీవన ప్రమాణాలు పెంపొదించుకొని సమాజ శ్రేయస్సుకు ఏ విధంగా పాటు పడాలో తెలియజెప్పారు. విద్యార్థి దశలోనే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని విద్య ద్వారా నేర్చుకోవాలి సమాజిక సేవ చేయాలనే విధంగా అవగాహన నైపుణ్యాలు పెంపొదించుకుని అవకాశము సామాజిక స్పృహ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంఈవో బషీర్ అహ్మద్, అంబటిపల్లి స్కూల్ జిహెయం జ్యోతి రాణి , లింగాల హైస్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి అప్పాయిపల్లి, చెన్నంపల్లి, లింగాల, హెచ్ఎంలు అరవింద్, పర్వతాలు,సుశీలమ్మ, శంకర్ సిఆర్పీలు హరిలాల్,విష్ణు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం సన్న బియ్యం పథకం

### - కాంగ్రెస్ సీనియర్ లీడర్ మంద రవీందర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి పేద ప్రజలకు వరం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకం అని కాంగ్రెస్ లీడర్ సీనియర్ మంద రవీందర్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న ఈ పథకాన్ని లబ్ధిదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎం. రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు



**లింగాల మేజర్ న్యూస్ :** పేదల ఆకలి తీర్చుడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్, వల్లభాపూర్,బకారం గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సర్కారు పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. సన్న బియ్యంను అత్యధికంగా పండించే దిశగా ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తుందని తెలిపారు. నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం పథకం విజయవంతం అయిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తున్నదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిన తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేష్ , నిరంజన్, రేషన్ డీలర్ ఇక్బాల్ ఖాన్, మండల పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎల్లికంటి కాశన్న,యన్ యస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి యాదవ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షురాలు జలగం ఎల్లమ్మ, నాయకులు మల్లేష్ ,తిరుపతి రెడ్డి, విష్ణు, బాలకృష్ణ , నిరంజన్ , బాలస్వామి ఫెరోజ్, శ్రీశైలం, అర్జున్, చందు, శేఖర్, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిరసనగండ్లలో ఘనంగా పూల రథోత్సవం : నేడు పెద్ద రథోత్సవం



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగాఆలయంలో రామనామ సమరణంతో మారుమోగింది. సీతారామచంద్రస్వామి దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు. మంగళవారం తెల్లవారు జామున ఆలయ చైర్మన్ దేరం రామశర్మ. ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో పూజారులు చిన్నరథం (పూలతేరు)ను వివిధ రకాల పూలు, మామిడి తోరణాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ మూర్తులను ఉంచారు. భక్తి శ్రద్ధలతో భక్తులు జైశ్రీరాం అనుకుంటు రథాన్ని లాగారు. అదేవిధంగా పూజారులు స్వామివారికి అభిషేకం, అర్చనాదులు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. బుధవారం రాత్రి మొదలుకొని గురువాం తెల్లవారుజాము వరకు పెద్దరథం (బ్రహ్మోత్సవం) కార్యక్రమం ఉంటుందని బ్రహ్మోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ కోరారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ పూజారులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ, దేరం వేణుశర్మ, దేరం ఆనంద్ శర్మ, దేరం గోపిశర్మ, దేరం శర్మ, దేరం ప్రవీన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## విటమిన్ల కోసమే పోర్టి ఫైడ్ సన్న బియ్యం పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యం లో ఒక క్వింటాలుకు కిలో పోర్టి ఫైడ్ బియ్యం కలుస్తాయని తహసిల్దార్ ఇబ్రహీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టి ఫైడ్ బియ్యంలో మైక్రో న్యూట్రిషన్ సప్లిమెంట్స్, పోలిక్ యాసిడ్, విటమిన్ బి 12, ఐరన్ కు సంబంధించినవి కలుస్తాయని తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు, ఈ బియ్యం నీటిలో కడిగేటప్పుడు పైకి తేలి కొద్దిసేపటి తర్వాత కరిగిపోతాయని ఇవి ప్లాస్టిక్ బియ్యమని ప్రజలు అపోహలు చెందవద్దన్నారు, విటమిన్ల కోసం ఇవి తప్పక తినాలని తహసిల్దార్ ఇబ్రహీం ప్రజలకు సూచించారు. ప్రతి రేషన్ షాపులలో సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయని తాహాసిల్దార్ పేర్కొన్నారు.

## సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కొత్తకోట మండల పరిధిలోని ముమ్మాల్లపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముమ్మాల్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అదే గ్రామానికి చెందిన అడ్డాకుల చరమందా, లక్ష్మి గృహాన్ని సందర్శించి, వారికి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న సన్నబియ్యం అందిందా లేదా అని ఆరా తీశారు. అప్పటికే సన్న బియ్యం తీసుకున్నామని సదరు కుటుంబ సభ్యులు బదులిచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని స్థానికులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గ్రామాల్లో ప్రజలు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో, కలిసికట్టుగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా కుల వివక్ష చూపించడం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఉన్న 19వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ సందర్శించి రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజు గంధం, ముమ్మాళ్ళపల్లి గ్రామస్తులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మా నాయకుడి పై అనవసర ఆరోపణ చేస్తే ఊరుకోం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఆత్మగౌరవాన్ని 100 కోట్లకు తాకట్టు పెట్టిన మాజీ ఎమ్మెల్యే గువ్వలకు అచ్చంపేట నియోజకవర్గం ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి లు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఘోరమైన ఓటమి చెంది సంవత్సరం కాలం వరకు అచ్చంపేట వైపు చూడని గువ్వల బాలరాజు కార్యకర్తల సమావేశం పేరుతో వచ్చి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ పైన మరియు ఈ ప్రాంత అభివృద్ధి పైన అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గత 16 నెలల కాలంలో అచ్చంపేట ఎంతవరకు అభివృద్ధి జరిగిందో పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలన్నారు.మా నాయకుడు ఎమ్మెల్యే డా వంశీకృష్ణ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించలేని మానవత్వం లేని నువ్వు ఇష్టానుసారంగా మాట్లాడటం సబబు కాదన్నారు. అచ్చంపేటలో గత పది సంవత్సరాల్లో పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లిన అచ్చంపేటను తిరిగి ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనుల పేరుతో అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ 100 కోట్లకు అచ్చంపేట ఆత్మ గౌరవం తాకట్టు పెట్టిన నువ్వు అచ్చంపేట గురించి మాట్లాడడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఎప్పుడో నిన్ను మీ టిఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి పడేశారని,స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో అచ్చంపేటలో మళ్లీ బయందోళన వాతావరణం ఇప్పటినుంచే కుట్రలు పన్నుతున్నావని, ఎన్ని ప్రయత్నాలు చేసినా స్థానిక సంస్థల్లో ఒక్క సీటు కూడా టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలందరూ కూడా సంతోషంగా ఉన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా కార్యకర్తల సమావేశం పేరుతో మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు మొదలైన వాటిపైన నీకు అవగాహన ఉంటే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.నీవు అచ్చంపేటకు ఇన్ని రోజులు అద్దె బిడ్డే గా అవసరం ఉండి పనిచేసినవు కానీ ఈ అచ్చంపేట ప్రజలు స్థానిక నాయకత్వాన్ని కోరుకొని డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణని అధికం మెజార్టీతో గెలిపించారని అదే స్ఫూర్తితో అదే స్థానిక ప్రజల ఆశీర్వాదంతో నిత్యం ప్రజల్లో ఉంటూ అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా ఆరోగ్యం కోల్కొని త్వరలోనే అచ్చంపేటకు చేరుకుంటాడని, ఇక్కడ జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాడని మరి కొద్ది రోజుల్లోనే ప్రజా జీవితంలోకి రాబోతున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య, యాదవ్ దర్గా కమిటీ చైర్మన్ రఫీ,నాయకులు మహబూబ్ అలీ , తిరుపతయ్య గౌడ్, ముత్యాలు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే వంశీకృష్ణపై మాజీ ఎంఎల్ఏ గువ్వలా బాల్ రాజ్ ఆరోపణలు అర్థరహితం - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట అభివృద్ధి పై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన ఆరోపణలు అర్థరహితమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నేతలు తో సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో గుండె ఆపరేషన్ చేయించుకున్న తర్వాత ఇప్పుడు కోరుకుంటున్నా డాక్టర్ వంశీకృష్ణ అనునిత్యం అచ్చంపేట అభివృద్ధి పైనే దృష్టి పెట్టారని ఏడాది కి 100 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న రని అన్నారు.మాజీ ఎమ్మెల్యే 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏడాదిలోన చేశారని, కావాలంటే గువ్వల బాలలు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని అన్నారు. ఎమ్మెల్యే కి అనారోగ్యం బాగా లేకున్నా అనునిత్యం అచ్చంపేట అధికారులతో సమీక్ష నిర్వహించి నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారంలో ఆదేశించారని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం సాగునీరు ప్రాజెక్టులకు పనులు ప్రారంభం చేశారన్నారు,, తెరాస పాలనలోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అచ్చంపేటలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేసింది అని అన్నారు. రుణమాఫీ, సన్నబియ్యం, మహిళకు ఉచిత బస్ సౌకర్యం, మహిళా సంఘాలకు రుణాలు, రాజీవ్ యువకిరణాలు, ఇందిరమ్మ ఇండ్లు అనేక పథకాలు అమలు అవుతుంటే,,, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ కు మతి భ్రమించి పోయిందని అన్నారు. ఇక నైన అసత్య ఆరోపణలు మానుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసన్న యాదవ్,పవన్, రాజ్ గోపాల్ అన్నారు.

## అర్హులైన వారందరూ సన్న బియ్యం ఉపయోగించుకోవాలి, పదర ఎంపీడీవో వెంకటయ్య,



**పదర, మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ ఉపయోగించుకోవాలని పదర ఎంపీడీవో వెంకటయ్య ప్రజలకు సూచించారు, మంగళవారం నాడు పదర మండల పరిధిలోని చెన్నంపల్లి, చిట్లం కుంట గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు, అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకు పనికి వెళ్లి మెజర్మెంట్ ప్రకారం పనిచేసి తిరిగి ఇంటికి వెళ్లాలని ఆయన సూచించారు, వేసవికాలం అయినందున మంచినీళ్లు వెంట తీసుకుపోవాలని ఆయన అన్నారు, గతంలో నాటిన మొక్కలకు ప్రతి మంగళవారం నీళ్లు పోసి కాపాడాలని గ్రామపంచాయతీ కార్యదర్శిలకు సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, లక్ష్మణ్, మంగులాల్, మోత్యా నాయక్, మహేష్,, రేనయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మధుగని బాలమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటయ్య మేస్త్రి బాలయ్య చంద్రశేఖర్ కొంకలి కృష్ణయ్య ధన్వాడ నాగరాజు శ్రీశైలం కొంకలి వెంకటేష్ మండల టిపిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ధీరమల్లు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలని ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సత్యన్నా ఏ స్వామి కె చంద్రయ్య ఉద్దాలు రాములు చిన్న నరసింహ రాజు నవీన్ అమరేందర్ గౌడ్ గట్టి స్వామి చంద్రయ్య రేషన్ షాప్ డీలర్స్ బి సరోజ బి సురేష్ గౌడ్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు



**వంగూరు మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుకను తలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ పి. మహేందర్ మంగళవారం తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డిండి చింతపల్లి దుందుభి వాగు నుండి అక్రమంగా సోమవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అబ్దుల్ కలాం ట్రాక్టర్ యజమాని గంధం ఆంజనేయులు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మహేందర్ తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్మన్ దొడ్డి గ్రామానికి చెందిన ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్గా కావేరి డీఈఓగా మాలిక ఎంఈఓగా ఆదర్శ్, హెచ్చంగా అశ్విని, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి, పిఆర్టియు మండల అధ్యక్షులు బలరాం, వెంకటయ్య, శ్రీను పాఠశాల ఉపాధ్యాయురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన్ సన్న బియ్యం పంపిణీ

### - కార్యక్రమాని ప్రారంభించిన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్జి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం కింద సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టు వ్యవహరిస్తుంది అని కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 రూపాయలు ఖర్చుపెట్టి రేషన్ షాపుల దగ్గర హంగు ఆర్భాటాలు చేస్తూ కనీసం ప్రోటోకాల్ పాటించకుండగా ప్రధానమంత్రి ఫోటోనీ పెట్టకుండా ఉండడాని తీవ్రంగా ఖండించారు.

## విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చంద్రాయన్పల్లికి గ్రామానికి చెందిన రైతు చిలికేశ్వరం వెంకటయ్య తన పశువుల కోసం నల్గొండ జిల్లా కొండమల్లెపల్లిలో గ్రాసాన్ని కొనుగోలు చేసి డీసీఎంలో తీసుకొస్తుండగా తన స్వగ్రామంలో విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. దీంతో డీసీఎంను రోడ్డు సమీపంలో ఉన్న లాల్లోకి తీసుకెళ్లారు. స్థానికులు నీళ్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన అప్పటికే పూర్తిగా పశుగ్రాసం కాలిపోయింది. ఎక్సవేటర్ సహాయంతో డీసీఎంలో దగ్ధమైన పశుగ్రాసాన్ని బగించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. పశు గ్రాసం విలువ రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు వెంకటయ్య కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని మర్రికుంట దగ్గర మంగళవారం సాయంత్రం వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు . హెల్మెట్ లేని వారిని, వాహనాలను నడిపిన మైనర్లను,డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేనివారిని, త్రీ రైడర్స్, వారి పైన జరిమానాలు విధించారు. మైనర్లు బైకులు నడిపిన , మద్యం తాగి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ తనిఖీలలో రూరల్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**మక్తల్ మేజర్ న్యూస్** సింగపూర్ లోని సమ్మర్ క్యాంపులో జరిగిన అగ్ని ప్రమాదంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్, ఏడు సంవత్సరాలు కు అగ్ని ప్రమాదంలో గాయాలు కాగా త్వరగా కోలుకోవాలని మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ... మార్క్ శంకర్, త్వరగా కోలుకోవాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు వారిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, దండు గౌడి బాల్ రెడ్డి, గోవింద్, రవి కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## బీద క్షయ వ్యాధిగ్రస్తుల భోజన సహాయార్థము



**మిడ్జిల్ మేజర్న్యూస్:** మిడ్జిల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం రోజు జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార మద్దతు కార్యక్రమంలో భాగంగా నిక్షేయా పోషణ్ యోజన వారి ఆధ్వర్యంలో మరియు లోక్ భారత్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో 2024-25 సంవత్సరంలో ఉన్న దాదాపు 50 మంది టిబి వ్యాధిగ్రస్తులకు టిబి మందులు వాడే సమయంలో పౌష్టికాహారం మద్దతుగా వివిధ ఆహార పదార్థాలు 3 %ెన్త్ర% బియ్యం, 1%ెన్త్ర% పప్పు ,1%ెన్త్ర% పల్లిలు 500 గ్రాములు మంచి నూనె. పై వారి సహకారంతో పి.హెచ్.సి ఆవరణలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ సి.హెచ్.ఒ ఆయుబ్ ఖాన్, యాసిన్ ఖాన్ మరియు సూపర్వైజర్స్ ప్రసాద్, సునాద టిబి ఇంచార్జ్ దేవయ్య, జంగయ్య, సంపత్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ప్రింక్లర్ పైపులు పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి మిట్ట సద గోడు గ్రామాలలో రైతులకు సబ్సిడీ ద్వారా మంజూరైన స్ప్రింక్లర్ పైపులను రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సబ్సిడీపై ప్రభుత్వం అందించిన వ్యవసాయ పరికరాలను సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి పాండురంగారెడ్డి లాలు యాదవ్ పి కృష్ణారెడ్డి రమేష్ గౌడ్ వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జనార్ధన్ సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మురికి కాలువలు రోడ్డుకు ఎత్తుగా, అడ్డంగా వేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 22 వ వార్డు గణేష్ నగర్ లో మురికి కాలువలు రోడ్డు కు ఎత్తుగా, అడ్డంగా వేయడం తో 4 నెలలుగా ప్రజలు తమ ఇళ్ల లోకి వెళ్ళటానికి నరకయాతన పడుతున్నారు.రోడ్డు కి అడ్డంగా, ఎత్తుగా ఉన్న మురికి కాలువల పొంటి ప్రజలు తమ ఇల్లలోకి నడుచుకుంటూ వెళ్తు చిన్న పిల్లలు, ముసలివాళ్ళు కిందపడి గాయలాపాలు అయ్యారు అని మెకానిక్ శ్రీను అన్నారు.వెంటనే మున్సిపల్ అధికారులు రోడ్లు వేయాలి, అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా మట్టి తో తాత్కాలిక పరిష్కారం చేయాలి అని, రోడ్డు కి ఇరువైపుల మురికి కాలువలు ఏర్పాటు చేయాలి అని మెకానిక్ శ్రీను అన్నారు.ఉగాది పండుగ పూట ఇదే మురికి కాలువ దగ్గర క్రిందా పడ్డ మహిళను పలకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ శ్రీనుతో పాటు వాజీద్ అలీఖాన్,పుంజాల శ్రీనివాసులు న్యాయవాది, బాలమియా, మన్యం,ఆంజనేయులు, శ్రీధర్, వెంకటేష్, మరియు 22వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** వరి చేనుకు పురుగుల మందు పిచికారి చేస్తుండగా,ఆ వాసన పీల్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన లోకిరేవు గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన కావలి సత్తయ్య ఈనెల 3వ,తేదీన తన వ్యవసాయ పొలంలో వరి పంటకు పురుగుల మందు పిచికారి చేస్తూ ప్రమాదవశాత్తు వాసనను పీల్చి అపస్మారక స్థితికిలోకి వెళ్ళాడు.కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయినట్లు సత్తయ్య కుమారుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మినీ వాటర్ ట్యాంకును ప్రారంభించిన కేవీఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో వేనేపల్లి నరసింహారావు( మాజీ సర్పంచ్) వేనేపల్లి లక్ష్మమ్మ (మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీయన్ రెడ్డి సంబంధిత అధికారులు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గల మంచినీటి సమస్యను తీర్చుటకు ముందుకు వచ్చి సొంతంగా మినీ వాటర్ ట్యాంకును నిర్మించడం మంచి పరిణామం అన్నారు. అనంతరం మండల విద్యాధికారి మురళీ మోహనాచర్య మాట్లాడుతూ పాఠశాలలోని బాలికల దాహార్తిని తీర్చుటకు మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించిన వేనేపల్లి కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ సర్పంచ్ వేనేపల్లిగణేష్ రావు దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితు రావు సింగిల్ విండో చైర్మెన్ సురేందర్ రెడ్డి ఎంపీడీవో బ్రహ్మచారి హెచ్ఎం సుదర్శన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రమేష్ మంద రాజేందర్ రెడ్డి పి కృష్ణారెడ్డి హమీద్ రాజా రంగా రావు బొజ్జ కృష్ణారెడ్డి ఎల్లా గౌడ్ సత్యం పుల్లయ్య సూర్య నాయక్ హరి నాథ్ బాలస్వామి దామోదర్ నిరంజన్ లక్ష్మీనారాయణ రజియా బేగం లచ్చు నాయక్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయురాలుకు షోకాస్ నోటీస్ జారీ చేసిన డీఈవో రమేష్ కుమార్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా నాగనూలు కస్తూర్బా గాంధీ పాఠశాలలో యామిని అనే 9వ తరగతి విద్యార్థిని స్టడీ అవర్స్ కు లేటుగా వచ్చిందని మూడు గంటల పాటు నిలబెట్టిన ఇంగ్లీష్ టీచర్ కళ్యాణిని విచారణ జరిపి డిఈఓ రమేష్ కుమార్ షాకాస్ నోటిస్ జారిచేశారు. వాటర్ తాగడానికి, బాత్రూం వెళ్తా అన్నా వెళ్ళనీయకుండా పనిష్మెంట్ ఇచ్చిందని విద్యార్థిని యామిని మనస్థాపానికి గురై చేయి కోసుకున్న ఘటనపై నాగర్ కర్నూల్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని శోభారాణితో డీఈఓ రమేష్ కుమార్ ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులతో విచారణ జరిపి విద్యార్థినులను కలిసి ఉపాధ్యాయురాలి తీరు విద్యార్థులతో ప్రదర్శిస్తున్న తీరుపై ప్రశ్నించడం జరిగిందని నేడు చేపట్టిన సమగ్ర విచారణ నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పించడం జరిగిందని తెలిపారు. ముందుగా సంఘటనకు కారకురాలైన ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణికి షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, ఉపాధ్యాయురాలు వివరణా తదనంతరం పూర్తిస్థాయిలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డిఇఓ తెలిపారు.

## అజ్జకొల్‌లో ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపూర్ మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులు, ఇతర సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులతో ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న నూతన తరగతి గదుల నిర్మాణంకు సంబంధించి వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకి టాయిలెట్స్ నిర్మాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబ్రహం, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలం కార్మికులకు కన్నీరు పెట్టించిన ఘనత కేసీఆర్ దే

## - అదే బాటలో రేవంత్ సర్కార్ - పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు
## - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జర్నలిస్టులకు కన్నీరు పెట్టించిన ఘనత గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సూర్య దినపత్రిక బ్యూరో శివకుమార్ నేతృత్వంలో వివిధ పత్రికలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిటి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహా , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మొయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఫీక్ ,జిల్లా కార్యనిర్వాహక కమిటి సభ్యులు సుకుమార్ ,రామకృష్ణ ,నరసింహ ఆరగిద్ద అనీల్ కుమార్ ,దాస్ ,దిలీప్ , మల్లికార్జున్ గౌడ్,కృష్ణ యాదవ్, విజయ్ కుమార్. కె ,కృష్ణ కె. ఓం ప్రకాష్,జగదీష్ ,ఇలియాస్,ఎస్ ఆనంద్ బాబు,కామరాజు ,కుమార్. డీ.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ని సర్వేనెంబర్ 29 లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఐదు కోట్ల నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాన్ని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి మరియు సాధికారత సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ, అందుకు అనుగుణంగా, జిల్లా కేంద్రంలో మహిళల కొరకు మహిళా సమాఖ్య భవనం నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని సర్వేనెంబర్ 29లో, 786 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 13 గదులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనం, మహిళల శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, కార్యాలయ వినియోగం, సామూహిక చర్చలకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేసినట్లు, మహిళ సమాఖ్య భవనం నిర్మాణం పూర్తి కావడంతో, గ్రామీణ మహిళలకు మరింతగా శిక్షణ అవకాశాలు, సామూహిక కార్యాచరణలకు వేదికలు, పాలకవర్గాల సమావేశాలు నిర్వహించుకునే అవకాశాలు లభించనున్నాయని, మహిళల అభివృద్ధికి ఇది పెద్ద మద్దతుగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట నాగర్కర్నూల్ తాహాసిల్దార్ తబిత రాణి, పంచాయతీరాజ్ ఏఈ శివకృష్ణ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంపు కార్యాలయంలో మంగళవారం గద్వాల మండలం బీరెల్లీ గ్రామానికి చెందినసిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన హరిజన దేవన్న 27,000/- అడ్డకుల సంతోషమ్మ 27,900/- శశికళ 7000/- రుకమ్మ 6500/- మొత్తం 68,400 రూపాయల చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అందజేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, బీరెల్లి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయన్న,అనంతపురం రాజారెడ్డి,దౌదర్ పల్లి గోపాల్ వర్మ, పటేల్ శ్రీనివాసులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, రహీం, ఏఫోన్, దేవన్న, అయ్యప్ప, నర్సింహులు, పరుశరాము పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757